

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
గురువారం | 16 నవంబర్ 2023 | www.navatelangana.com

ధర్మా జీవితం స్ఫూర్తిదాయకం

- నమ్మినసిద్ధాంతం కోసం పనిచేసిన కమ్యూనిస్టు
- సంస్మరణ సభలో పోతినేని సుదర్శన్



5లో...

ఆపదలో ఆదుకునే కందాళను గెలిపించాలి

- ఇలాంటి నాయకుడిని కాపాడుకోవాలి
- మాజీ మంత్రి సంభాని



4లో...

ప్రజా సమస్యలపై పోరాడే శక్తి..

కమ్యూనిస్టులకే ఉంది

- పేదలకు భూములు పంచిన చరిత్ర సీపీఐ(ఎం)దే
- పాలేరు సస్యశ్యామలం కోసం మహాపాదయాత్ర చేశా..
- సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం
- గ్రామగ్రామాన అపూర్వ స్పందన



నవతెలంగాణ- కూసుమంచి

ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేసే శక్తి కమ్యూనిస్టు పార్టీలకు మాత్రమే ఉందని సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలగూడెం, కిస్టాపురం, పోచారం, బోడియా తండా, చౌటపల్లి, బండమీద తండా, గైగొల్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ, రాష్ట్ర చరిత్రలో ఎప్పుడైనా పేద ప్రజల కోసం కార్మిక, కర్షక వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేసి, ఆ పోరాటాల్లో విజయాలు సాధించిన చరిత్ర కమ్యూనిస్టులకే ఉందని. ముఖ్యంగా సీపీఐ(ఎం)కు ఉందన్నారు. వేల ఎకరాలు భూములు నిరుపేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకు ఉందని, ఇది ప్రజలు గుర్తించాలన్నారు. పాలేరు నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని గోదావరి జలాలను పాలేరు జలాశయంలో కలిస్తే పాలేరు నియోజకవర్గంలో పాటు ఖమ్మం జిల్లా సస్యశ్యామలవుతుందని, ఆనాడు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 2600 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం గోదావరి జలాలు పాలేరు జలాశయంలో కలిపే ప్రయత్నం చేస్తున్నారంటే ముమ్మాటికి సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పాదయాత్ర ఫలితమేనని అని అన్నారు. గోదావరి జలాలు పాలేరు జలాశయంలో

మిగతా 3లో...

38 ఉపసంహరణలు

ఖమ్మంలో 13, భద్రాద్రి కొత్తగూడెంలో 25 నామినేషన్‌లు వెనక్కి

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 215 మంది అభ్యర్థులు బరిలో..



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి : తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలకు గాను 215 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. బుధవారం సాయంత్రానికి ఉభయ జిల్లాల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. ఖమ్మం జిల్లాలో మొత్తం 133 నామినేషన్లు దాఖలు కాగా 13 మంది ఉపసంహరించుకున్నారు. 120 మంది బరిలో నిలిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 120 నామ పత్రాలకు గానూ 25 మంది ఉపసంహరించుకోగా 95 మంది బరిలో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పాలేరు నియోజకవర్గం నుంచి 37 మంది, ఖమ్మం నుంచి 33 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అతితక్కువగా వైరా నియోజకవర్గం నుంచి 12 మంది మాత్రమే పోటీ చేస్తున్నారు. సత్తుపల్లి నుంచి 23 మంది, మధిర నుంచి 15 మంది తుదకు నిలిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా, కొత్తగూడెం నుంచి 30 మంది, ఇల్లందు నుంచి 20, పినపాక నుంచి 18, అశ్వారావుపేట నుంచి 14, భద్రాచలం నుంచి 13 మంది పోటీలో ఉన్నారు.

ఉపసంహరణలు ఇలా...

ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం నుంచి ముగ్గురు అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. వీరిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయ, అయన బంధువు సోలీపురం జయచంద్రారెడ్డి, బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వర్లు సతీమణి అల్లిక వెంకటరమణి ఉపసంహరించుకోగా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన రామసహాయం మాధవీరెడ్డి బరిలో ఉన్నారు. మధిర నియోజకవర్గం నుంచి కళ్యాణం రమేష్, దొంతమల్ల కిషోర్ కుమార్ ఉపసంహరించుకున్నారు. ఈ నియోజక వర్గంలో బీఆర్‌ఎస్ రెబల్ అభ్యర్థిగా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ నుంచి నామినేషన్ వేసిన బొమ్మెర రామ్మూర్తి బరిలో

మిగతా 3లో...

సీపీఐ(ఎం)లోకి భారీగా చేరికలు

- బిఆర్‌ఎస్‌తో పాటు వివిధ పార్టీల నుండి..
- 52వ డివిజన్‌లో 40 కుటుంబాలు
- ఆహ్వానించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా, అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్



నవతెలంగాణ-ఖమ్మం

స్థానిక 52వ డివిజన్‌లో ఖమ్మంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ (ఎం) హయంలోనే ఖమ్మంలో ప్రశాంతత, అభివృద్ధి చెందిందని అందుకే పార్టీలోకి బిఆర్‌ఎస్ పార్టీకి, వివిధ పార్టీలకు రాజీనామాలు చేసి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ సమక్షంలో 52వ డివిజన్‌లో 40 కుటుంబాలు చేరారు. సీపీఐ(ఎం) పార్టీలోకి 52వ డివిజన్‌లో షేక్.చిన్న హుస్సేన్ నాయకత్వంలో షేక్.నాగుల్ మీరా, కరీమ్, నాగుల్ మీరా,

మిగతా 3లో...



సత్తుపల్లిని జిల్లా చేయడమే లక్ష్యం

- అభివృద్ధి ఇంతటితో ఆగకూడదు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య

8లో...

చివరి రక్తం బొట్టు వరకూ ప్రజాసేవకే నా జీవితం అంకితం

- స్థానికుడు కావాలా... స్థానికేతరులు కావాలా..?
- అభివృద్ధి, ప్రజల ఆశీర్వాదమే నన్ను గెలిపిస్తుంది
- ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని నేను
- రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వం : ఎన్నికల ప్రచారంలో వనమా, కోనేరు, ఎడవల్లి



8లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
02
ఖమ్మం
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

అమ్ముడుపోయే నాయకులను చిత్తుగా ఓడించాలి

- రంగులు మార్చి రాజకీయాలు అవసరమా?
- జనం కోసం నికరంగా నిలిచే వారిని గెలిపించాలి
- సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని



నవతెలంగాణ-నేలకొండపల్లి

ఈనెల 30వ తేదీన పాలేరులో జరుగుతున్న ఎన్నికల్లో డబ్బులకు, కాంట్రాక్టులకు అమ్ముడు పోయే నాయకులను, రాజకీయాలను చిత్తుగా ఓడించాలని సిపిఐ(ఎం) పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం మండలంలోని కోరట్లగూడెం, కోనాయిగూడెం, ఆరెగూడెం, అచర్లగూడెం, గువ్వలగూడెం, ముజ్జుగూడెం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలతో తమ్మినేనికి ఎదురేగి మహిళలు మంగళహారతులు, పూలమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ధన బలానికి జన బలానికి మధ్య పోటీ జరుగుతుందన్నారు. ఒకవైపు అధికార దాహంతో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ వైపు రంగులు మార్చే కార్పొరేట్ నాయకులు పోటీలో ఉండగా, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు తమ్మినేని సుబ్బయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని చిన్ననాటి నుండే ఎర్రజెండాపై విశ్వాసంతో గత 50 ఏళ్లుగా కష్టజీవుల కోసం నిజాయితీగా అహర్నిశలు కృషి చేస్తున్న తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలతో పరిచయం లేని కొంతమంది కార్పొరేట్ శక్తులు కాంట్రాక్టు పనులు పెంచుకోవడం కోసం సంపాదించిన ఆస్తులు కాపాడుకోవడం కోసం రాజకీయాలలో చేరి స్వచ్ఛమైన రాజకీయాలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. స్వార్థ యోజనాల కోసం అధికార దాహంతో పూటకో పార్టీ మారుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యక్తులు చట్టసభలకు వెళ్తే ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. అసెంబ్లీలో ఏనాడు ప్రజా సమస్యలపై చర్చ పెట్టని వారు, అవకాశవాదం డబ్బు మదం అహంకారంతో రంగులు మార్చే రాజకీయాలు మనకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. వారు గతంలో ఏ పార్టీలో ఉన్నారో, నేడు ఏ పార్టీ తరపున పోటీ చేస్తున్నారో, రేపు మరే పార్టీలోకి చేరతారో ప్రజలు గమనించాలన్నారు. ప్రచారంలో జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, దుగ్గి వెంకటేశ్వర్లు, సిరికొండ ఉమామహేశ్వరి మారుతి కొండలరావు, మండడపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, శీలం అప్పారావు, డేగల వెంకటేశ్వరరావు సిరికొండ నాగేశ్వరరావు గురజాల వెంకటేశ్వర్లు మారుతి సూర్యనారాయణ దండా సూర్యనారాయణ నున్న మధుసూదన్ మేగడ లింగరాజు అమరబోయిన బిక్షం బోయినపల్లి కొండలరావు సిరికొండ వెంకట్రావమ్మ గాదె వెంకటేశ్వర్లు గురజాల ఉపేందర్ రావ్ బొడ్డు మధు సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో పలువురు చేరిక

ఖమ్మంరూరల్ : పేదలకు అండ ఎర్రజెండా అని సిపిఎం ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి.మోహన్‌రావు అన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో సిపిఎం శ్రేణులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆరెంపుల గ్రామంలో తమ్మినేని తనయుడు సంఘమిత్ర ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని మంగళగూడెం గ్రామంలో సిపిఎం పట్ల పలువురు ఆకర్షితులై సిపిఎంలో చేరారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కొప్పుల రామయ్య, జోన్ కన్వీనర్ వడ్డమూడి నాగేశ్వరరావులు వారికి సిపిఎం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, యామిని ఉపేందర్, పి.సంగయ్య, ఉరడీ సుదర్శన్‌రెడ్డి, తోట పెద్ద వెంకటరెడ్డి, పెంట్యాల నాగేశ్వరరావు,వల్లూరి సీతారామరెడ్డి,మద్ది వెంకట రెడ్డి,తాటి వెంకటేశ్వర్లు,భూక్యా నాగేశ్వరరావు, పొన్నం వెంకటరమణ, సిలివేరు బాబు, అర్వంకి తిరుమలయ్య, కారుమంచి గురవయ్య, పొన్నం భాస్కర్, చాంద్ పాషా, తిరపయ్య, పోలారి నాగయ్య, హనుమంతు, గంధం లక్ష్మీ, భరత్, నాగమణి, ఉప్పలయ్య, నర్సమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీర తిలకం దిద్ది, హారతి ఇచ్చి ఘన స్వాగతం

నవతెలంగాణ-వైరాటౌన్



సీపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ వైరా మండలం రెబ్బవరం గ్రామంలో తాళ్లూరి ధనలక్ష్మి భూక్యా వీరభద్రంకు వీర తిలకం దిద్ది, హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బొంతు రాంబాబు, పారుపల్లి ఝాన్సీ, మండలం నాయకులు తూము సుధాకర్, తాళ్లూరి నాగేశ్వరరావు, గుత్తా రామకష్ణ, తుమ్మల రమేష్, దొబ్బల నాగయ్య తాళ్లూరి రామకృష్ణ, షేక్ రఫీ, షేక్ సైదులు, తూము సురేష్, సామినేని బాబు పాల్గొన్నారు.

'కారు' గుర్తుకు ఓటెయ్యండి... అభివృద్ధికి బాటలు వేయండి

- ఇంటింటి ప్రచారంలో సండ్ర సతీమణి మహాలక్ష్మి

నవతెలంగాణ-సత్తుపల్లి



కారు గుర్తుకు ఓటేయడం ద్వారా అభివృద్ధి బాటలు వేసిన వారమవుతామని సత్తుపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య సతీమణి మహాలక్ష్మి ప్రజలను కోరారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులను వెంటేసుకొని మహాలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాకముందు, వచ్చాక జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు. 11సార్లు ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చినా చేయలేని పనులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలిచ్చిన రెండు అవకాశాలతోనే కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక పథకాలను చేసి చూపించారని మహాలక్ష్మి స్పష్టం చేశారు. అది సంక్షేమమైనా, అభివృద్ధైనా కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ఇదే క్రమంలో సత్తుపల్లి అభివృద్ధి సండ్రతోనే సాధ్యమన్నారు. ఇంక ఎవరివల్ల కానేకాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ ఛైర్మన్ వనమా శ్రీనివాసుదేవరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకమరాజు, కౌన్సిలర్లు ఎండీ అనీష్, అమరవరపు విజయనిర్మల, మేకల భవాని, కంటె నాగలక్ష్మి, నాయకురాళ్లు కూసంపూడి మాధురి, కొత్తూరు తులసి, రామిశెట్టి రాజేశ్వరి, నాయకులు ఎండీ అబ్దుల్లా, వీరిశెట్టి సురేష్, పసుమర్తి కృష్ణారావు, మానుకోట సత్యనారాయణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- ఖమ్మంకార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ దాదె అమృత, సతీష్ ఆధ్వర్యంలో డివిజన్ నుండి మైనారిటీ నాయకులు 30 మంది కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు..కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెహబూబ్ అలీ, షౌకత్ అలీ, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, టౌన్ జనరల్ సెక్రటరీ ఇస్సాక్ కార్పొరేటర్ దాదె ఆమత. సతీష్, ధనాలకోట సురేష్,గోపి, సురేష్, షంషుద్దీన్, యాసిన్, డివిజన్ ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ముత్తయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - బోనకల్



మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు పోతగాని ముత్తయ్య కుటుంబాన్ని సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్, సిఐటియు జాతీయ కోశాధికారి మండడపు సాయిబాబు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు బుధవారం పరామర్శించారు. పోతగాని ముత్తయ్య ఇటీవల మృతి చెందారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి కిలారు తిరుపతయ్య భార్య సత్యవతిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిలారు తిరుపతయ్య అకాల మరణం చెందటం సిపిఎంకి తీరని లోటు అన్నారు. వారి వెంట లక్ష్మీపురం ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, శాఖ కార్యదర్శి గుద్దూరి వెంకట నరసయ్య, మాజీ శాఖా కార్యదర్శి పత్తి రాధాకృష్ణ, నాయకులు కిలారు రామకోటయ్య ఉన్నారు.

చట్టసభల్లో కమ్యూనిస్టులుండాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు

నవతెలంగాణ-మధిర



కార్మిక వర్గం పేద కడుపులు నింపే ఎర్రజెండా కావాలా ప్రజలను దోసుకునే బీఆర్ఎస్, కాంగ్రెస్ కావాలా అనేది ప్రజలు ఆలోచించి ఓట్లవేయాలనీ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కోరారు. మధిర నియోజకవర్గం సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్ గెలుపు కోసం మధిర మండలం ఖమ్మంపాడు శాఖ కార్యదర్శి భాదినేని వెంకట నర్సయ్య అధ్యక్షత జరిగిన జనరల్ బాడీలో ఆయన మాట్లాడారు. అనంతరం కామ్రేడ్ పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిరిహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మద్దాల ప్రభాకరావు, దెందుకూరు గ్రామ కార్యదర్శి అల్లూరి నాగేశ్వరరావు, షేక్ సైదులు, అంగడాల అమరయ్య, కంచం కృష్ణ, షేక్ రహీం, ఖాసీం షాహెబ్, లాల్ షాహెబ్, వజ్రమ్మ, నరసింహారావు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గెలుపు ప్రజా ఉద్యమాలకు ఊపు

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్

నవతెలంగాణ-కారేపల్లి

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) గెలుపుతో ప్రజా బలం చేకూరుతుందని సిపిఎం రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ అన్నారు. బుధవారం కారేపల్లిలో మండలకమిటీ సమావేశం ఉసిరికాయలపల్లిసర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో మూడ్ శోభన్ మాట్లాడుతూ ప్రజల పక్షాన, పేదల సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న వైరా సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం గెలిపించటం ద్వారా పేదల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు దాసరి మల్లయ్య, వజ్జా రామారావు, కే.ఉమావతి, వల్లభినేని మురళి, భూక్యా లక్ష్మన్, ముండ్ల ఏకాంబరం, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై... చట్టసభల్లో చర్చల్లేవ్

- కార్పొరేట్ల ఆదాయాన్ని పెంచే పనిలో పాలకులు
- కేరళ తరహా ప్రభుత్వం మనకు రావాలి
- చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాలి
- సత్తుపల్లి సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి



నవతెలంగాణ-సత్తుపల్లి

ప్రజా సమస్యలను పట్టించుకొనే పాలకులు కరువయ్యారని, ప్రజల సమస్యలను చట్టసభల్లో చర్చించే ప్రజా ప్రతినిధులు మచ్చుకైనా లేరని సత్తుపల్లి అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి అన్నారు. బుధవారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బోసుబొమ్మ సెంటర్, జలగంనగర్, వెంగళరావునగర్, విరాట్‌నగర్, సింగరేణి క్వార్టర్స్, ద్వారకాపురి, గాంధీనగర్, జవహర్‌నగర్, గుడిపాడు, అంబేద్కర్‌నగర్, అయ్యగారిపేట, గ్యాస్ గోడౌన్ ఏరియా, సిద్దారం రోడ్డు, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో భారతి సీపీఐ(ఎం) శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, ప్రజల కోసమే మనమున్నామని భావిస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలోని కేరళ తరహా ప్రభుత్వం మనకు రావాలని మాచర్ల భారతి అన్నారు. 14 రకాల నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా అక్కడి ప్రభుత్వం ముఖ్యమంత్రి పినరయి ఆధ్వర్యంలో విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. గూడులేని పేదలకు ఇండ్లు కట్టించడం, విద్యా, వైద్యానికి పెద్దపీట వేయడం, వెనుకబాటుగా ఉన్న సామాజిక వర్గాలను ఆదుకోవడం లాంటి అనేక కార్యక్రమాలను కేరళ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఆ విధంగా పాలన సాగించే ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకొనే విధంగా ప్రజలు ఆలోచన చేయాలన్నారు. అంతేగాని నోట్‌కు ఓటు వేసే విధానం ఉన్నం కాలం పాలకులకు ప్రజల సమస్యలు పట్టవన్నారు. ఈ విధానం సమూలంగా నశించి పాలకులు ప్రజల గురించి ఆలోచించే రోజు రాకమానదని భారతి స్పష్టం చేశారు. ఈ విధమైన భావజాలం ఉన్న సీపీఐ(ఎం) తరపున సత్తుపల్లి నుంచి పోటీచేస్తున్న నన్ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించడానికి సుత్తీ కొడవళి నక్షత్రం గుర్తుపై ఓట్లేయాలని భారతి ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, మాదినేని రమేశ్, జాజిరి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, కొలికపోగు సర్వేశ్వరరావు, బాల బుచ్చయ్య, చావా రమేశ్, మోరంపూడి వెంకటరావు, సంపత్, సైదా, రామకృష్ణ, బడేమియా, కోటయ్య, ఐద్వా నాయకురాళ్లు జాజిరి జ్యోతి, పాకలపాటి ఝాన్సీ, చెరుకు కుమారి, చావా కవిత, తెనాలి పుష్ప, బండ బసవమ్మ, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పఠాన్ రోషిని పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే శక్తి.. కమ్యునిస్టులకే ఉంది



మొదటి పేజీ తరువాయి

కలిపితే, పాలేరు నియోజకవర్గంలో పాటు ఖమ్మం జిల్లా సస్యశ్యామలవుతుందని, ఆనాడే దుమ్ముగూడెం మహాపాదయాత్ర నిర్వహించిన సందర్భంగా మన పార్టీ ఆరోజే చెప్పిందని ఈరోజు ప్రభుత్వాలు మారినా, ప్రతిపాదనలు, డిజైన్లు మార్చి పనులు ప్రారంభించినా, అది కమ్యూనిస్టులు చేపట్టిన దుమ్ముగూడెం మహాపాదయాత్ర ఫలితమే అని మరోసారి గుర్తు చేశారు. ఆనాడు దళితవాడల అభివృద్ధికై కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించా అని, ఈ సైకిల్ యాత్ర ఫలితంగా దళితవాడల్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాలు చేసినా, అది దళిత వాడల అభివృద్ధికి నిర్వహించిన సైకిల్ యాత్ర ఫలితమేనని అన్నారు. ముత్యాలగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా తెల్దారుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మడిపల్లి వెంకన్న స్వచ్ఛందంగా విచ్చేసి తమ్మినేని సమక్షంలో సిపిఎంలో చేరారు.

సీపీఐ సీనియర్ నాయకులు సంగబత్తుల వెంకటరెడ్డిని కలిసిన తమ్మినేని

మండలంలోని గైగొళ్లపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు సంగబత్తుల వెంకట్ రెడ్డిని ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఎం పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం కలిశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం నుంచి తాను పోటీ చేస్తున్నానని, తమకు ఓటు వేయాల్సిందిగా వెంకటరెడ్డిని అడిగారు.

తమ్మినేనికి గ్రామ గ్రామాన అపూర్వ స్పందన

తమ్మినేని వీరభద్రం మండలంలోని ఆయా గ్రామాలలో ప్రచారం నిర్వహించగా అపూర్వ స్పందన లభించింది. గ్రామగ్రామాన పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తమ్మినేని జిందాబాద్ సిపిఎం జిందాబాద్ అంటూ యువకులు నినాదాలు చేశారు. యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచారంలో పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్, మండల ఇంచార్జీ బుగ్గవీటి సరళ, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, మల్లెల సన్మతరావు, తోటకూర రాజు, బిక్కసాని గంగాధర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, కర్ణబాబు, మూడు గన్య నాయక్, కిష్టయ్య వెంకటయ్య, వ్యకాస మండల అధ్యక్షుడు చిట్టూరి వెంకన్న జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య పాల్గొన్నారు.

మా ఇంట్లో భోజనం చేయటం జీవితంలో మర్చిపోలేని విషయం..



తమ్మినేని వీరభద్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కిష్టాపురం గ్రామానికి చేరుకున్నారు. తమ్మినేని వీరభద్రం వస్తున్నారని విషయం తెలుసుకున్న ఇర్రి ప్రకాశం-సుగుణమ్మ దంపతులు తమ్మినేని ప్రచార రథానికి ఎదురెళ్ళి ఆహ్వానం పలికారు. మీలాంటి నాయకులు ఆరోజు మా ఇంట్లో భోజనం చేసిన విషయాన్ని మర్చిపోలేదని మళ్ళీ మీరు ఇలా ప్రచారంలో మళ్లీ మా ఊర్లో కలవడం చాలా ఆనందంగా ఉందని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

"తమ్మినేని వీరభద్రం ఆనాడు దళితవాడల అభివృద్ధికై నిర్వహించిన సైకిల్ యాత్రలో భాగంగా కృష్ణపురం గ్రామానికి చేరుకున్నారు. ఆ రోజు రాత్రి మా ఇంట్లోనే భోజనం చేసి అక్కడే పడుకున్నారని, ఇలాంటి నాయకులు మన నియోజకవర్గంలో సిపిఎం తరపున పోటీ చేయటం మనందరి అదృష్టమని, ఇలాంటి నాయకున్ని మనం గెలిపించుకోవాలి" అని వారు గర్వంగా చెప్పారు.



ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపండి

- సీపీఐ(ఎం) అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్
- పార్టీ టూ టౌన్ కమిటీ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)కి ఓటేసి ప్రశ్నించే గొంతు అయిన నన్ను అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం టూ టౌన్ లోని పెవిలియన్ గ్రౌండ్, మామిళ్ళగూడెం, ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ టూ టౌన్ ప్రాంతంలో సీపీఎం అధ్వర్యంలో మామిళ్ళగూడెం అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త బస్టాండ్ అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎం అని అన్నారు. ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు. నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ, ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గత 45 సంవత్సరాల నుంచి సీపీఐ(ఎం)లో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు. అందుకనే ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని, మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు. ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు మచ్చ సూర్యం, లక్ష్మి, నర్రా రమేష్, చింతల రమేష్, తుడుం ప్రవీణ్, జే.వెంకన్నబాబు, భూక్యా ఉపేందర్ నాయక్, యాట రాజేష్, బి.సాగర్, కే.రాజేష్,యమ్.డి. గౌస్, సి.యచ్. భద్రం, షేక్. హుస్సేన్, పకీర్ సాబ్, బి.ముత్తయ్య, వీరప్ప, స్వామి, లక్ష్మయ్య, గుమ్మడి. బిక్షం, నరపోగు. నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయం మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేస్తాం

- టిడిపి నియోజక వర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ

నవతెలంగాణ- ఇల్లందు



తెలుగుదేశం రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు వచ్చే ఎన్నికల్లో పనిచేస్తామని టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. బుధవారం నియోజక వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముద్రగడ వంశీ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయడం లేదని ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఏ పార్టీతో కలిసి పని చేయాలన్నది ఆలోచిస్తామని అన్నారు. భవిష్యత్తు పార్టీ ప్రణాళికపై సమావేశం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. రెండు రోజుల్లో రాష్ట్రపార్టీ నిర్ణయం ప్రకటిస్తుందనీ, రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు తెలుగుదేశం తమ్ముళ్లు సిద్ధంగా ఉన్నామని, గతంలో తెలుగుదేశం పార్టీ మద్దతుతో గెలిచిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ ఇల్లందు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదనీ షాడో ఎమ్మెల్యే హరి సింగ్ నాయక్ ఐదు సంవత్సరాలు అందరిని బెదిరిస్తూ భయపెడుతూ రాజకీయాలు చేశాడే తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. ఈ సమావేశంలో బయ్యారం, కామేపల్లి, టేకులపల్లి, గార్ల, ఇల్లందు రూరల్ ఇల్లందు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)లోకి భారీగా చేరికలు

మొదటి పేజీ తరువాయి

ఖాసిం, నాగుల్ మీరా, సైధా, కరీమ్, చిన్న నాగుల్ మీరా, షేక్.మౌలాలి, షేక్. షఫీ, మహ్మద్. ఖలీల్, శుబాని,చిన్న మైబు, అస్మా,ఖజభి, రిజవాన, మైబు, సన్ని,శుబాను, పెద్ద నాగుల్ మీరా వారి కుటుంబ సభ్యులు అందరు సీపీఎం లో చేరారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, అభ్యర్థి యర్రా. శ్రీకాంత్ లు మాట్లాడుతూ సీపీఎం చేస్తున్న పోరాటాలను చూసి, సీపీఎంతోనే ఖమ్మం అభివృద్ధి చెందిందని నమ్మి పార్టీలో చేరిన వారందరికీ పార్టీ నుండి ధన్యవాదాలు తెలిపారు. సమస్యలకు వలయంగా ఖమ్మం మారిందని, పోరాడే సీపీఎం కే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ప్రజలు స్వేచ్ఛందంగా ఓటు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, జబ్బార్, నవీన్ రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి, బోడపట్ల సుదర్శన్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి గౌస్, నాయకులు నర్రా.రమేష్, చింతల. రమేష్, తుడుం.ప్రవీణ్, జే.వెంకన్నబాబు, వీరబాబు, సి.యచ్. భద్రం, షేక్. హుస్సేన్, పకీర్ సాబ్, బి.ముత్తయ్య, వీరప్ప, స్వామి, లక్ష్మయ్య, గుమ్మడి. బిక్షం, నరపోగు. నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

నవతెలంగాణ-తల్లాడ

సత్తుపల్లి నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి గెలుపు కోరుతూ రేజర్ల, డీబీ వెంకటగిరి, బిల్లుపాడు కాలనీ, జగన్నాధపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పోరాటాలు చేస్తున్న పార్టీ అభ్యర్థికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణ రెడ్డి, పులి కృష్ణయ్య, అనుములు కృష్ణయ్య చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, పాల్గొన్నారు.

రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ బీఆర్ఎస్‌కు రాజీనామా



ఖమ్మం : జిల్లా రైతు బంధు సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు కన్వీనర్ పదవికి, బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశారు. బీఆర్ఎస్ పార్టీలో నేతలకు ప్రజాప్రతినిధులకు విలువ లేదన్నారు. రైతులకు మంచి చేస్తున్నని చెబుతున్న కేసిఆర్ కాళేశ్వరంలో కోట్ల ప్రజాధనాన్ని అవినీతికి ఎలా పాల్పడ్డారని ప్రశ్నించారు. వెంకటేశ్వరరావు కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉంది.

38 ఉపసంహరణలు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. సత్తుపల్లి నుంచి గద్దల సుబ్బారావు, అద్దంకి అనిల్‌కుమార్ నామినేషన్ వెనక్కు తీసుకున్నారు. వైరా నియోజకవర్గం నుంచి లకావత్ గిరిబాబు, శెట్టిపల్లి శ్రీనుతో పాటు కాంగ్రెస్ టిక్కెట్ ఆశించిన ధరావత్ రామ్మూర్తినాయక్ వెనక్కు తగ్గారు. విజయాబాయి తండ్రి దశ దిన కర్మ నేపథ్యంలో నామినేషన్ ఉపసంహరించుకోలేదు. ఖమ్మం నుంచి కొమ్ము రమేష్, మిట్టకోల దినేష్, ఏలినాటి కోటయ్య నామినేషన్‌లు రద్దు చేసుకున్నారు. ఫార్వర్డ్ బ్లాక్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బరిలో ఉన్న జలగం వెంకట్రావు పోటీలో ఉన్నారు. పినపాక నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాజీ జడ్పీటీసీ బట్టా విజయగాంధీ నామినేషన్ రద్దు చేసుకున్నారు.

పది మంది నామినేషన్లు ఉపసంహరణ

ఇల్లందు : నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ బుధవారం ముగిసింది. పదిమంది అభ్యర్థులు నామినేషన్‌లు ఉపసంహరించుకున్నారు. వీరిలో సూర్ణపాక నాగేశ్వరావు, వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, మంగీలాల్ వాంకుడోత్, భూక్య మంగీలాల్, నమోదర్ కుమార్ అంగోత్ గుండెబోయిన నాగమణి, మోహన్ జీ, హరికిషన్ బాణోత్ స్రవంతి, సురేందర్ పూనెం ఉన్నారు. బరిలో 20 మంది అభ్యర్థులు ఉన్నారు.

అహంకారానికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలు

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం



అహంకారానికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మంలోని తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులు... కబ్జాలు భూ దందాలతో అరాచక ఖమ్మంగా మారిందని ఆరోపించారు. ఈ ఎన్నికలు చారిత్రక ఎన్నికలు అని అన్నారు. తెలంగాణ ఎన్నికలు దేశ ఎన్నికలకు ఓ మలుపు తిరుగుతోందని, రాహుల్ గాంధీ నాయకత్వం లో తెలంగాణ లో కాంగ్రెస్ జెండా ఎగరేద్దామన్నారు. అనంతరం తుమ్మల సమక్షంలో రఘునాథపాలెం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శారద, ఆమె భర్త గుడిపూడి రామారావు, పలు గ్రామాల కార్యకర్తలు నేతలు, కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో జిల్లా జట్టు అరుదైన గౌరవం

నవతెలంగాణ-కల్లూరు

మెదక్ జిల్లా తూప్రాన్ నందు జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో సబ్ జూనియర్ పోటీలు ప్రారంభ సందర్భంగా ఖమ్మం జిల్లా జట్టు బుధవారం గౌరవ వందన స్వీకారం చేసింది. ఖమ్మం జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీరరాఘవయ్య బాలికల టీం శిక్షకులు బి.సత్యనారాయణ రెడ్డి మేనేజర్ దుర్గారెడ్డి, శిక్షకులు బి.పవన్ కుమార్, ఖమ్మం జిల్లా టెక్నికల్ అఫిషియల్ ఏ.కృష్ణ నేషనల్ రిఫరల్ ఎస్ ప్రసాద్ వీరందరు ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించారు.

మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దండు సారయ్య

నవతెలంగాణ- ఇల్లందు



రాష్ట్రంలో ముదిరాజ్, శివశక్తి నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీ నాయకుడు, తెలంగాణ ముదిరాజ్ భవన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, శివశక్తి రాష్ట్ర నాయకులు దండు సారయ్య బుధవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ సాక్షిగా బిఆర్ఎస్ లో చేరారు. ఆయనకు తెలంగాణ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ టిఆర్ఎస్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ముదిరాజ్, శివశక్తి నాయకులకు రాష్ట్రంలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఆయనతోపాటు బిఆర్ఎస్‌లో పలు వార్డుల నుండి ప్రముఖులు బాణాల శ్రీనివాస్, కోటగిరి రాజేందర్, కోటగిరి నవీన్, మహేష్, శేఖర్ ఉన్నారు.

నవతెలంగాణ

నాకు రాజకీయ జన్మనిచ్చింది ఎన్టీఆర్

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం



నాకు రాజకీయ జన్మనిచ్చింది ఎన్టీఆర్ అని, రాష్ట్ర విభజనతో ప్రాంతీయ పార్టీలకు రాష్ట్రంలో అవమానాలు ఎదురైనా తెలుగుదేశంలోనే ఉన్నానని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్‌లో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనేది నా ఆశయమన్నారు. 'నాకు పదవులు అవసరం లేదని, జిల్లా అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నానని, భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ నన్ను అక్కున చేర్చుకుందని, ఖమ్మం గెలుపు తెలంగాణ గెలుపు అని, నేను కష్టపడ్డ పార్టీ నన్ను ఓడించిందంటే ఆ పార్టీలో ఉండకూడదు అని వచ్చా అని, ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని, ఖమ్మంలో కాంగ్రెస్ గెలుపు తెలంగాణ రాజకీయాల్లో మలుపు తిరుగుతోందని, తెలుగుదేశం పార్టీ నాకు మద్దతుగా నిలిచిందంటే ముప్పై ఏళ్ల కష్టంకు గౌరవం దక్కిందన్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాలను మలుపు తిప్పే ఎన్నికలు ఇవి అని, రాష్ట్రం అంతా వదిలి ఖమ్మం, పాలేరులో ఓడించాలని బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తుందని, అది మీ తరం కాదన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, జావిద్, సాదు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధిర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

నవతెలంగాణ-ముదిగొండ



మధిర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, దళిత బంధు పథకం తను పోరాటం చేస్తేనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క చెప్పటం సిగ్గుచేటని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో చిరుమర్రి, పమ్మి, మల్లన్నపాలెం, గంధసిరి, బాణాపురం, పెద్దమండవ గ్రామాల్లో బుధవారం లింగాల ప్రచారం విస్తృతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకం కోసం భట్టి విక్రమార్క ఎక్కడ ధర్నా చేశాడో చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. మల్లు భట్టి విక్రమార్క ఆరాటం, పోరాటం కేవలం మధిర నియోజకవర్గ ప్రజలను మోసం చేసి లబ్ధి పొందటమేనని ఆయన ఎద్దేవా చేశారు. మధిరలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన భట్టి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యేను ఓడించి తన గుర్తు కారు గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని లింగాల కమల్ రాజు ఓటర్లను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పిటిసి సభ్యులు పసుపులేటి దుర్గవెంకట్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్, నాయకులు ఎర్ర వెంకన్న, పొట్ల ప్రసాద్, బంక మల్లయ్య, సామినేని నాగేశ్వరరావు, వేముల శ్రీనివాస్, ఓరుగంటి నాగేశ్వరరావు, రాయబారపు ఉపేందర్, తాటికొండ ఉపేందర్, పమ్మి, గంధసిరి ఎంపిటిసి సభ్యులు కోయ రమేష్, పంది సుభాషినిశ్రీనివాస్, పచ్చా సీతారామయ్య, నెల్లూరి హనుమంతరావు, కోడె బాబు, లంకెల బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ దోపిడీ చేసిన సొమ్మును కక్కిస్తాం

ఎన్నికల ప్రచారంలో భట్టి విక్రమార్క

నవతెలంగాణ-ఎర్రుపాలెం



పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పాలకులు దోపిడీ చేసిన ప్రజల సొమ్మును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దోపిడీ చేసిన సొమ్మును కక్కిస్తామని మధిర నియోజ వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క ఘాటుగా విమర్శించారు. ఎర్రుపాలెంతో పాటు తెల్లపాలెం, కండ్రిక, బంజర, పెద్ద గోపురం, బనిగండ్లపాడు, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. భట్టి విక్రమార్కకు మండల తెలుగుదేశం పార్టీ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు దోమల సామేలు భట్టిని కలిసి మద్దతు తెలిపారు. పలు పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రజలు కేసీఆర్‌కి అధికారం ఇస్తే ప్రజా సంపదను దోచుకోవడం తప్ప ఏమి చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్రంలో పీపుల్స్ ప్రభుత్వం తీసుకురావడానికి అదిలాబాదు నుండి ఖమ్మం వరకు నాలుగు నెలలు ఆరోగ్యాన్ని లెక్కచేయ కుండా మండుటెండలో పాదయాత్ర చేశానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా ఐదు సంవత్సరాలు ప్రభుత్వంపై పోరాడానని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండారు నరసింహారావు సేలం ప్రతాపరెడ్డి, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, శీలం శ్రీనివాసరెడ్డి, వెంకటరామిరెడ్డి, రాజీవ్ గాంధీ, వేజెండ్ల సాయి పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యం

సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ- మధిర



ప్రజల పక్షాన పోరాడే పార్టీ, ప్రశ్నించే గొంతు సిపిఐ(ఎం)నేనని, మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యమని మధిర అసెంబ్లి సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ ప్రజలను కోరారు. బుధవారం ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో పార్టీ పట్టణ కార్యదర్శి మండవ ఫణింద్ర కుమారి అధ్యక్షతన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుండి స్టేషన్ రోడ్, హరిజనవాడ, విజయవాడ రోడ్డు, ముస్లిం బజార్, యాదవ బజార్, మెయిన్ రోడ్, లడక బజార్‌లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం డబ్బు సంచులతో వచ్చే వారిని ఓడించి ప్రజలకోసం పోరాడే తనను గెలిపించాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను మన గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుకనవుతానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం నరసింహారావు, ఒంగురి రాములు, పడకండి మురళి, తేల్లబ్రోలు రాధాకృష్ణ, మద్దాల ప్రభాకర్, మందా సైదులు, మధు, విజయ్, వెల్సన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపించండి

మధిరను అభివృద్ధి చేసి చూపిస్తా

ఆత్కూరు, కృష్ణాపురం, సిరిపురం, రొంపిమల్ల, మల్లారం, రామచంద్రపురం, గ్రామాలలో బుధవారం సీపీఐ(ఎం) మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎన్నికల పోటీ జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంకు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉండడం వల్ల మధిరకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రజల తరపున పోరాడే పార్టీ సిపిఐ(యం) అని, నిత్యం సమస్యలపై అంగన్వాడీలు, ఆశాలు, హమాలీలు, ప్రతి కార్మిక సంఘాల హక్కులను పోరాడి సాధించామని, ప్రభుత్వంపై ఎన్నో ఉద్యమాలు చేశామని, అందువల్ల ప్రజల యొక్క బాధలు తెలుసు అని, ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి నన్ను మధిర ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ అఖిల భారత కోశాధికారి అధికారి మందడపు సాయిబాబు, మధిర మండల కార్యదర్శి మంద సైదులు, శీలం నరసింహారావు, మద్దాల ప్రభాకర్, మధు, విజయ్, సుధాకర్ నాయకులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకునే కందాళను గెలిపించాలి

- **ఇలాంటి నాయకుడిని కాపాడుకోవాలి**
- **మాజీ మంత్రి సంభాని**

నవతెలంగాణ -కూసుమంచి



బిఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి మనస్సున్న వ్యక్తి అని, ఆపదలో ఆదుకునే వ్యక్తి అని, ఇలాంటి నాయకుడు దొరకడం పాలేరు నియోజకవర్గ ప్రజల అదృష్టమని, గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని జుజ్జుల్‌రావుపేట, వాల్యా తండా గ్రామాల్లో బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సంభాని చంద్ర శేఖర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ...గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయలకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు. కావున ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఎన్నిక సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, జడ్పిటిసి ఇంటర్ బేబీ, బీఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తాళ్లూరి జీవన్ కుమార్ పాల్గొన్నారు.

అప్పుడెట్లుండే ఖమ్మం ....ఇప్పుడెట్లా ఉంది...

రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

నవ తెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



కనీస సౌకర్యాలు కూడా కరువైన ఖమ్మం ఒకప్పుడు ఎట్లుండే.. నేడు అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేసిన ఖమ్మం ఇప్పుడు ఎట్లుంది అని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలోని 39, 40, 41, 42, 46, 47, 48వ డివిజన్ నందు బిఆర్ఎస్ శ్రేణులు అధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో ద్వారా పువ్వాడ ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు.ఒకప్పుడు ఖమ్మం నగరంలో 2వేలు ఉన్న గజం నేడు 20వేలకు పెరిగిందని, అందుకు కారణం మనం చేసిన అభివృద్దే అన్నారు. ఖమ్మం నగరం ఇంకా అభివృద్ధి చెందుతుందని, రాబోయే రోజుల్లో హైద్రాబాద్ తరువాత ఖమ్మం నగరం అంత అభివృద్ధి జరుగుతుందన్నారు.ఇవన్నీ మనం సాధించుకున్న ప్రగతికి నిదర్శనమని, మళ్ళీ ఇవన్నీ ఇలానే కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకోల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్.షకీనా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్‌జెసి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయుకులు, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలిస్ వెంకన్న పాల్గొన్నారు.

టెక్నాలజీతో చిల్లర రాజకీయాలు

ఖమ్మంకు, ప్రజలకు చేసింది ఏమీ లేక, నన్ను ఎదుర్కోలేకనే టెక్నాలజీ సాయంతో నేను దూషించినట్లుగా సోషల్ మీడియాలో ఫేక్ వాయిస్ రికార్డ్‌లు పోస్ట్ చేసి చిల్లర రాజకీయాలకు తెరలేపడం విచారకరమని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఖమ్మం 4వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పాండురంగాపురంలో దండా రాజశేఖర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అయన మాట్లాడుతూ నన్ను నేరుగా ఎదుర్కొనలేకనే ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ తెర లేపిందని ఆరోపించారు. సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి నా వాయిస్‌తో కార్పొరేటర్‌ను తిట్టినట్లు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం పట్ల విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలవడానికి మరి ఇంత దిగజారిపోయినందుకు బాధగా ఉందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, వంటికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, జోగుపర్తి ప్రభాకర్, కంచర్ల దయాకర్, ఎడేల్లి బిక్షం, ఫ్రాన్సిస్, వలి, బుజ్జి, తీగల సతీష్, ఫయాజ్, తంగెళ్లపల్లి శ్రీను పాల్గొన్నారు.

ధర్మా జీవితం స్ఫూర్తిదాయకం

- **నమ్మినసిద్ధాంతం కోసం పనిచేసిన కమ్యూనిస్టు**
- **సంస్మరణ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్**
- **ధర్మాకు పలువురి నివాళులు**

నవతెలంగాణ-కొత్తగూడెం



గుగులోత్ ధర్మా జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకం కావాలని, తన తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేశాడని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు గుగులోత్ ధర్మకు ఘన నివాళులర్పించారు. బుధవారం ధర్మ సంస్కరణ సభ కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించారు. కెహెచ్. ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గుగులో ధర్మ కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు ధర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన జీవితాంతం ప్రజా పోరాటం చేశారన్నారు. ఆయన జీవితం నేటికరం యువతకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ధర్మం నిలబడి పోరాటాలు చేసిన సంఘటనలు, అనుభవాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా



వెంకటేశ్వర్లు, ఏజే.రమేష్, యం.జ్యోతి, యంబి.నర్సారెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కున్సోత్ ధర్మ, కె.శ్రీధర్, దొడ్డ రవి, వీర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వద్దిరాజు రవిచంద్ర నివాళులు...

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గుగులోతు ధర్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ధర్మ దశదిన కర్మకాండ కొత్తగూడెం క్లబ్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర హాజరై ధర్మకు ఘనంగా నివాళులర్పించి ఆయన భార్య కౌసల్య, కుమారుడు రవికిరణ్, కుమార్తె విజయభాయి, అల్లుడు జీవన్ బాబులతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి సానుభూతి ప్రకటించారు.

పలువురి నివాళులు

గుగులోతు ధర్మనాయక్ తన తుది శ్వాస వరకు తాను నమ్మిన ఆశయం కోసం పనిచేశారని, విద్యార్థి, కార్మిక, ప్రజా సంఘాల నాయకుడిగా, సీపీఐ(ఎం) జెండాను చివరి వరకు వీడలేదని తెలిపారు. తీవ్రమైన అనారోగ్యంతో బాధపడతూ ప్రజా సమస్యలు, పోడు భూముల సమస్య పరిష్కారం కోసం పోరాడారని గుర్తుచేశారు. ధర్మా 'సార్థ జీవిగా' ధనజీవిగా చరిత్రలో నిలిచిపోతారని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సుబ్బారావు, జోగు రామ్, కున్సోత ధర్మ డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మురళి, న్యాయవాది జలసూత్రం శివరాం ప్రసాద్, గిరిజన సంఘం జాతీయ నాయకులు ఆర్.శ్రీరామ్ నాయక్, ధర్మ కుటుంబ సభ్యులు భానోత్ విజయబాయి, జీవన్ బాబు, గుగులోత్ రవి కిరణ్, సాయి రోహిత్, గుగులోత్ భీమారావు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కాలనీలను నిర్మించిన చరిత్ర సీపీఐ(ఎం)ది

- **పేదల భూములు గుంజుకున్న ఘనత కాంగ్రెస్, బీఆర్ఎస్‌ది**
- **పేదల గొంతుక కారం పుల్లయ్యను గెలిపించండి**
- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్**

నవతెలంగాణ-భద్రాచలంరూరల్



భద్రాచలం పట్టణంలో పేదల కోసం పోరాటం చేసి నివాస కాలనీలను ఏర్పాటు చేసిన చరిత్ర సీపీఐ(ఎం)కి ఉందని, పేదల భూములు గుంజుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసే ఘనత కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులకి దక్కుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు.పట్టణంలోని శ్రీలంక అశోక్ నగర్, కొత్త కాలనీలలో సీపీఐ(ఎం) నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భద్రాచలం ప్రజల దహార్తి తీర్చేందుకు మూడు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసిన ఘనత అమర జీవులైన సున్నం రాజయ్య, కుంజ బుజ్జిలకే దక్కుతుందని అన్నారు. భద్రాచలం పట్టణానికి డిగ్రీ, పీజీ కాలేజీలను సాధించి ఏజెన్సీ పిల్లలకు ఉన్నత విద్యను అందేలాగా సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులు కృషి చేశారని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) ప్రజా ప్రతినిధులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్య, మీడియం బాపూరాలతో పాటు జడ్పిటిసి ప్రభావతి ఆయంలోనే భద్రాచలం పట్టణంలో అనేక రకాల మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. పేదల తరపున అనేక రకాల పోరాటాలు చేసి సాధించే ప్రస్తుత ఎమ్మెల్యే భద్రాచలం పట్టణానికి ఒక రూపాయి నిధులు కూడా తీసుక రాలేక చేతకాని ఎమ్మెల్యేగా మిగిలారని విమర్శించారు. భద్రాచలం అభివృద్ధి ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయకపోగా ప్రభుత్వ పథకాలలో సైతం అవినీతికి పాలుపడ్డ ఘనత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకె దక్కుతుందని తెలిపారు. ఒక అవకాశం వస్తే భద్రాచలం మొత్తాన్ని దోచుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎదురుచూస్తున్నారని, ఈ ప్రమాదాన్ని గుర్తించి పట్టణ ప్రజలు సీపీఐ(ఎం) ఓటు వేసి పోరాడే కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రశెట్టి వెంకట రామారావు, సంతోష్, శాఖ సభ్యులు సతీష్ బాబు, పుణ్యవతి, గణపతి, అమ్మ గౌతమి, రవణమ్మ సులోచన, రజిని తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక స్థానాల్లో విజయం సాధించేది బీఆర్ఎస్సే

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు**

నవతెలంగాణ-పినపాక



రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి మూడోసారి గెలుపొంది దక్షిణాది రాష్ట్రాల్లో ఎవరు సాధించలేని విజయాన్ని సాధిస్తామని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డితో కలిసి దుగినేపల్లి, జానంపేట, చేగర్శల, గడ్డంపల్లి, ఉప్పాక గ్రామపంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలియజేశారు. ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దుగినేపల్లి ఎంపీటీసీ యగ్గడి ఉమాదేవి సత్యనారాయణకు ఎన్నికల ప్రచార కరపత్రాలు అందజేశారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో ఆయన సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుభద్ర దేవి వాసు బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతిథులు, తదితరులు పాల్గొన్నారు.



ఊరూరా సీపీఐ(ఎం) ప్రచారం

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఊరూరా పార్టీ గుర్తు, పార్టీ ఆశయాలను ప్రభావితం చేసే విధంగా ప్రచారం నిర్వహించనున్నట్లు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చిరంజీవి తెలిపారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ నుండి రెండు ఎన్నికల ప్రచార వాహనాలను ఆయన పార్టీ పతాకం ఊపి ప్రారంభించారు. విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రతీ ఊరిలో పార్టీ గుర్తు వెళ్ళే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి అర్జున్‌రావు పిట్టల, మండల కమిటీ సభ్యులు సోడెం ప్రసాద్, మడిపల్లి వెంకటేశ్వరరావు, కుంజా మురళీ, శ్రీ వేణు తదితరులు పాల్గొన్నారు.

'పాయం'కు తప్పిన 'గాంధీ' గండం..!

- **ఫలించిన రాజీ చర్చలు**
- **నామినేషన్ ఉపసంహరించుకున్న కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి గాంధీ**

నవతెలంగాణ-బూర్గంపాడు



ఎట్టకేలకు పినపాక కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థి బట్టా విజయ్ గాంధీ నామినేషన్ ఉప సంహరించుకోవడంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి 'పాయం'కు గండం తప్పింది. బుధవారం నామినేషన్‌ను బట్టా విజయ్ గాంధీ ఉపసంహరించుకోవడంతో ఈ ఉత్కంఠకు తెరపడింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ఆశించి భంగపడ్డ బూర్గంపాడు మండలం పోల వరం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ క్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పలుమార్లు చర్చలు విజయ్ గాంధీతో చేసిన ఫలించలేదు. ఈ సమయంలో మణుగూరులో నామినేషన్ దాఖలు చేసే సమయంలో బట్టా విజయ్ గాంధీ పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీలో ఈ విషయమై విస్తృతంగా చర్చ సాగింది.

ఫలించిన 'రాజీ' చర్చలు

బుధవారం నామినేషన్ ఉపసంహరణకు చివరి రోజు కావడంతో విజయ్ గాంధీ నామినేషన్ ఉపసంహరించుకుంటాడా? లేదా? అనే విషయం పై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో బూర్గం పాడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధీతో చర్చలు జరిపారు. ఖమ్మం మాజీ ఎంపీ, పీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో మరోమారు చర్చలు జరిపి ఫలప్రదం చేశారు. దీంతో బుధవారం మధ్యాహ్నం 2:30 గంటలకు నామినేషన్‌ను 'గాంధీ' ఉపసంహరించుకున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లును ఇతర ముఖ్య నాయకులను కలిసి ఈ ఎ న్నికలలో పాయం గెలుపుకు సహకరిస్తానని గాంధీ పేర్కొన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటే శ్వర్లకు 'గాంధీ' గండం తప్పినట్లు అయింది.

కారం పుల్లయ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ఈనెల 31వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి సిపిఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్య గెలుపును కోరుతూ పార్టీ శ్రేణులు గ్రామాలలో విస్తృతంగా ప్రచార నిర్వహిస్తున్నారు. మారుమూల గిరిజన గ్రామమైన కొమ్మనాపల్లిలో జరిగిన ఇంటింటి ప్రచారంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సరియం ప్రసాద్ మాట్లాడుతూ... పుల్లయ్యను అసెంబ్లీకి పంపితే సున్నం బట్టి వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు సాగు త్రాగునీరు సౌకర్యంతో పాటు, విద్య, వైద్యం, రహదారుల అభివద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాడన్నారు. ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి కారపు లైను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ చేస్తున్న ప్రచారానికి గిరిజన గ్రామాల ప్రజల నుండి అనూహ్యస్పందన వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

రాముని దర్శనానికి రాని కేసీఆర్‌కు పది సీట్లు కావాలనడం విడ్డూరం

- **ఇండ్లలో సోదాలు దుర్మార్గం**
- **ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య**
- **కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు తెలిపిన ఆర్యవైశ్య సంఘం**

నవతెలంగాణ-ఇల్లందు



రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాద్రి రాముని దర్శనానికి రాని కేసీఆర్ కు ఉమ్మడి జిల్లాల్లో పది సీట్లు కావాలనడం విడ్డూరమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బయ్యారం మండలం, గరిమెళ్ళ, వినోబా నగరం, గౌరారం, కోడి పుంజుల తండా, లక్ష్మినరసింహపురం, ఉప్పలపాడు, గొల్లగూడెం, నాగారం తండా, నర్సాతండా, మాన్యా తండా, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక గ్రామస్థులు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఇల్లందు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు తెలిపిన 15 గంటల్లోనే పట్టణంలోని పలువురు వ్యాపారస్తుల ఇళ్ళలో సోదాలు నిర్వహించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఓటమి భయంతోనే పట్టణంలో గల పలువురు ప్రముఖులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, మీరు ఎంత అణచివేయాలని చూసే కొద్దీ పదింతల రెట్టింపు వేగంతో మా కాంగ్రెస్ నేతలు ముందుకు వెళ్తారే తప్ప, మీ ఉడత ఊపులకు భయపడరు అని అన్నారు. రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉప్పలపాడు ఉప సర్పంచ్ మూల ఉషారాణి, మండలానికి చెందిన 6గురు వార్డు సభ్యులతో పాటు 200 కుటుంబాలకు చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయ్యప్ప రెడ్డి, వైఎస్సార్ టీపీ నాయకురాలు బాణోత్ సుజాత, మండల అధ్యక్షుడు మునలయ్య, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు భూక్యా పద్మ, పోలెబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు సోమేష్, వెంకటపతి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ అభ్యర్థి కూనంనేని గెలుపునకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపుకు సీపీఐ(ఎం) కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. బుధవారం స్థానిక మంచికంటి భవన్‌లో నియోజకవర్గ కన్వీనర్ కాసాని ఐలయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పోతినేని మాట్లాడుతూ కొత్తగూడెంలో రాజకీయ టూరిస్ట్ జలగం వెంకటరావు, అవకాశవాది వనమా వెంకటేశ్వరరావును ఓడించి ప్రజా స్వామిక వాది కూనంనేని సాంబశివరావును గెలిపించాలని పిలుపునిచ్చారు. వామపక్షాల అభ్యర్థులు అసెంబ్లీలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడుతారని, ప్రజాస్వామ్య



రక్షణకై నిలబడతారన్నారు. కమ్యూనిస్టులు లేని అసెంబ్లీలో ప్రజా సమస్యలు వెలుగులోకి రావని, ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపిస్తే ప్రజా గొంతుకగా పని చేస్తారన్నారు.

ప్రశ్నించే శక్తులను అసెంబ్లీకి పంపించండి... సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు

ప్రశ్నించే శక్తులను అసెంబ్లీకి పంపించాలని సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజక వర్గ అభివృద్ధికి వామపక్ష శక్తులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. అవకాశవాద రాజకీయాలను ఓడించి స్వచ్ఛ రాజకీయాలను గెలిపించాలని పిలుపు నిచ్చారు. కొత్తగూడెం సీపీఐ తప్పక గెలుస్తుందని, అందుకు కమ్యూనిస్టుల సాగించిన పోరాటాలే నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, ఎం.జ్యోతి, నర్సారెడ్డి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, దొడ్డా రవి, వీర్ల రమేష్, యు.నాగేశ్వరరావు, మందా నరసింహారావు, ఎంవి.అప్పారావు, నగేష్, వీరన్న, లక్ష్మి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ జీవీఎల్.శిరీష

నవతెలంగాణ-పాల్వంచ



లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిలా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ జివిఎల్.శిరీష అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో పిసిపిఎన్ డిటి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజరీ కమిటీ నందు ఆరు కొత్తగా నియమించిన స్కానింగ్ సెంటర్లు నాలుగు రెనివల్స్‌కు అనుమతి ఇవ్వడంపై తీర్మానం చేశారు. అదేవిధంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ... జిల్లాలో ఎక్కడైతే అబార్షన్ రేటు, ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉన్న ఏరియాలలో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని, ఆయా ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలలో నిర్వహించాలని చర్చించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచి వారికి చట్టపరమైన శిక్షలు వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ ముక్కంటేశ్వర, డాక్టర్ చైతన్య డాక్టర్ కోరా డాక్టర్ అనూష, డాక్టర్ నరేందర్, డిపిఆర్ఓ శ్రీనివాసరావు, డిప్యూటీ డెమో ఎండి ఫయాజ్ మోయుద్దీన్ పాల్గొన్నారు.

వీరయ్య గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-దుమ్ముగూడెం



భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న పొదెం వీరయ్య గెలుపు కోసం పార్టీ శ్రేణులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం కే లక్ష్మీపురం, గౌరవరం, పైడాకులమడుగు, ఫైడిగూడెం బండారి గూడెం గ్రామాలలో పంట పొలాలు ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీ లతోపాటు ఎస్టీ డిక్లరేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, నాయకులు బైరెడ్డి సీతారామారావు, కంచు వెంకటేష్, శివ కనుబుద్ది దేవా, డింగి సందీప్‌రెడ్డి, నర్సాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ శివరామకృష్ణ, పూజారి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని పాత నారాయణరావుపేట గ్రామంలో గల అంగన్వాడి సెంటర్‌లో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో ఆయుర్వేద వైద్యాధికారిణి ఉషారాణి కీళ్లవాతం, సంధివాతం, గ్యాస్ ట్రబుల్, అజీర్ణం, చర్మ వ్యాధులు, స్త్రీ సంబంధిత వ్యాధులు, రక్త హీనత, పుండ్లు, మెడ నొప్పులు, కిడ్నీలో రాళ్లు, మలబద్ధకం, జలుబు, దగ్గు, దమ్ము, ఆయాసం, జ్వరం వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ఎన్‌సిఎస్ ఈశ్వరి, ఏఎన్ఎం సరోజినీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అశ్వారావుపేట బరిలో 14 మంది

- గతం కంటే పెరిగిన పోటీదారులు
- అత్యధికులు స్వతంత్రులే

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఈ ఏడాది జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో అశ్వారావుపేట స్థానానికి 14 మంది బరిలో నిలిచారని ఉపసంహరణ గడువు అయిన బుధవారం ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు ప్రకటించారు. మొత్తం 23 మంది నామినేషన్‌లు దాఖలు చేయగా స్క్రూటినీలో సిపిఐ(ఎం) డమ్మీ అభ్యర్థి ఆదినారాయణ, బహుజన ముక్తి పార్టీ అభ్యర్థి దరావత్ హనుమంతరావులు నామినేషన్‌లు అర్హత కోల్పోయాయి. 21 మందిలో 7 గురు తాటి నవీన్, మూడ్ రవిచంద్ర, వాసం పోలయ్య, అరియన్ ప్రశాంత్, ఎం.కిరణ్, కంగాల కల్లయ్య, సున్నం నాగమణిలు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. బరిలో నిలిచిన వారిలో అర్జున్‌రావు (సిపిఐ ఎం),ఆదినారాయణ జారే(కాంగ్రెస్), మడకం ప్రసాద్ (బీఎస్పీ), మెచ్చా నాగేశ్వరరావు(బీఆర్ఎస్)లు గుర్తింపు పొందిన జాతీయ పార్టీల అభ్యర్థులు. రిజిస్టర్ కాబడిన, గుర్తింపు పొందని జాతీయ, రాష్ట్ర



పార్టీలకు చెందిన ఊకే రవి(గోండ్వానా దండకారణ్య పార్టీ), కన్నెబోయిన వెంకట నర్సయ్య (గోండ్వానా గణతంత్ర పార్టీ), పద్దం వెంకట రమణ(ఏలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), మునుగొంద వెంకట ముత్యం (భారతీయ చైతన్యం యువజన పార్టీ), ముయ్యబోయిన ఉమాదేవి (జనసేన) ఉన్నారు. మరో ఐదుగురు ఆంగోతు క్రిష్ణ, ఊకే ముక్తేశ్వర రావు, కిషోర్ కల్మూరి, కుంజా నాగమణి, తంబళ్ళ రవి లు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ పడుతున్నారు. దీంతో 14 మంది ఎన్నికల బరిలో నిలిచారు. కాగా 2014లో 10 మంది, 2014 లో 15 మంది, 2018 లో 12 మంది తలపడ్డారు. ఈ ఏడాది గతంలో కంటే మరో ఇద్దరు అదనంగా అంటే మొత్తం 14 మంది పోటీలో నిలిచారు. గతంలోనూ ప్రస్తుతం ప్రధాన పార్టీలు కంటే స్వతంత్ర అభ్యర్థులు ఏ అధికంగా పోటీ పడటం గమనార్హం.

కాంగ్రెస్‌లో చేరిన వారాల వేణు

- పార్టీలోకి ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షుడు వీరయ్య

నవతెలంగాణ-బూర్గంపాడు

డీసీసీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ బూర్గం పాడు మండల ఉపాధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు వారాల వేణు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో వారాల వేణుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పొదెం వీరయ్య పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారాల వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరానని పేర్కొన్నారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్ర ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు వారి కార్యకర్తలకు,



నాయకులకు తప్ప సామాన్య ప్రజలకు ఏమి అందలేదని తెలిపారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూర్గం పాడు మండల అధ్యక్షుడు దుగ్గం పూడి కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహ్మద్ ఖాన్, జిల్లా కార్యదర్శి చల్లా వెంకట నారాయణ, నియోజకవర్గ నాయకులు కనితి కృష్ణ, మండల గౌరవాధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, నాయకులు ఇంగువ రమేష్, గొల్లమారి రత్నారెడ్డి, కోట నాగిరెడ్డి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్ష పదవికి పొన్నెకంటి రాజీనామా

నవతెలంగాణ-జూలూరుపాడు

బీఆర్ఎస్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షుడిగా కొంతకాలంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కాకర్ల ఎంపిటిసి పొన్నెకంటి సతీష్ కుమార్ తన పదవికి రాజీనామా బుధవారం చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు తన రాజీనామా పత్రాన్ని పంపించారు. కొన్ని అనివార్య కారణాల వలన బాధ్యతల నుండి తప్పుకుంటూ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష పదవితోపాటు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు పొన్నెకంటి సతీష్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలుపుతూ నా రాజీనామాను ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

పది ఉత్తీర్ణతకై ఉపాధ్యాయుల కృషి అవసరం

- జిల్లా విద్యాధికారి ఎం.వెంకటేశ్వరచారి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాధికారి, పాఠశాలలో నిర్వహించబడుతున్న తరగతులను, ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో పిల్లల రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. పిల్లల రోజువారి షెడ్యూల్‌ను అడిగి తెలుసుకున్నారు. 10 జీపీఏ సాధించేందుకు విద్యార్థులు పక్కా ప్రణాళికతో అభ్యసన చేయాలని, దీనికి అనుబంధంగా ఉపాధ్యాయులు నిరంతర విద్యా బోధనను అందించి, అధిక ఉత్తీర్ణతకు కృషి చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి నమోదవుతారని, దీని ద్వారా ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకమైన యూనిక్ ఐడెంటిఫికేషన్ లభిస్తుందని, ఎస్-ఎస్‌సి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో కూడా ఈ పెర్మనెంట్ ఎడ్యుకేషన్ నెంబరు ప్రాధాన్యతను సంతరించుకొని ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించి, దానికి అనుగుణంగా ఎఫ్ఆర్ఎస్ యాప్ లోని విద్యార్థుల రిజిస్ట్రేషన్‌ను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్శనలో జిల్లా విద్యా శాఖ కోఆర్డినేటర్‌లు జె. అన్నామని, యస్‌కె. సైదులు, ఎన్.సతీష్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ పి.లీల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యువత లక్ష్యం కోసం పోరాడాలి

- జూలూరుపాడు సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-జూలూరుపాడు

యువత ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యం సాధించుకునేంత వరకు పోరాడాలని జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ యువత, విద్యార్థులు ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం నెరవేర్చటం కోసం కృషి చేయాలన్నారు. ఆరు సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల వరకు ఎవరైతే విద్యార్థులు కష్టపడి చదువుతారో వారు సమాజంలో ప్రయోజకులవుతారన్నారు. నేటి సమాజంలో విద్య, ఉద్యోగం ముఖ్యమైనవని, అందుకోసం చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు చదువు పూర్తి చేసిన యువతీ యువకులు తమ లక్ష్యం నెరవేర్చుకునేందుకు కృషిచేయాలన్నారు. ఈ సమాజంలో సెల్‌ఫోన్, ఇతర కొన్ని కార్యక్రమాల మీద దృష్టి సారించకుండా సెల్‌ఫోన్ను తమ అభివృద్ధికి ఉపయోగపడే విషయాలను తెలుసుకోవాలని, నేటి నిరుద్యోగులు పరీక్షలు వ్రాసే సమయంలో అట్టి పరీక్షలకు సంబంధించిన విషయాలను సెల్‌ఫోన్లో శోధించి తెలుసుకుని, అవగాహన చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలని తెలిపారు. అదే విధంగా యువత నిబద్ధతతో నిజాయితీగా పనిచేయాలని అన్నారు. అక్రమ మార్గాల వైపు, ఇతర అక్రమ కార్యక్రమాల వైపు పోల్చడకుండా వ్యాయామాలు, క్రీడల పైన దృష్టి సారించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, చదువుపైనే దృష్టి సారించాలని సిఐ తెలిపారు.

దిశా ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-అశ్వాపురం



మణుగూరు పట్టణంలో బుధవారం దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలు వాటిని ఎదుర్కోవాల్సిన పరిస్థితులపై అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆర్థిక సౌలంబనలో మెరుగుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పూజల లక్ష్మీ, శిరీష, గౌతమి, విజయలక్ష్మీ, కవిత, జ్యోతి లీలావతి జయమ్మ రమాదేవి, మాధవి, ముత్తమ్మ, షమీం పాల్గొన్నారు.

నాటు సారాయి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ద్విచక్ర వాహనంపై నాటు సారాయి తరలిస్తున్న వ్యక్తిపై బుధవారం పోలీసులు నమోదు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, స్టేషన్ సిబ్బంది కలిసి పెద్ద నల్లబల్లి గ్రామ వైపుగా పెట్రోలింగ్ నిమిత్తం వెళ్లారు. ఆ సమయంలో ఓ వ్యక్తి మోటార్ సైకిల్ మీద వస్తు పోలీసులను చూసి కంగారు పడుతూ వెళతుండగా అతనినీ వెంబడించి పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న ఆరు లీటర్ల నాటు సారాయి ఉంది. అతని వివరాలు అడగగా మీడియం జోగారావు చంద్రు గూడెం గ్రామం చతీస్గఢ్ వాసిగా తెలిపాడు. చతీస్‌ఘడ్‌లో నాటు సారాయిని తక్కువ ధరకు కొని చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నానని తెలిపాడు. ఎస్సై కేశవరావు దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | నవంబర్ 16-2023 www.navatelangana.com

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- బూర్గంపాడు తహసీల్దార్ తిరుమలచారి

నవతెలంగాణ-బూర్గంపాడు

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని బూర్గంపాడు తహశీల్దార్ తిరుమలచారి అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ శ్రీనివాసరావు పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక కళాబృందం ద్వారా ఓటు హక్కుపై ప్రజలకు చైతన్య కళాజాతర ద్వారా



అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ఓటు కలిగిన ప్రతి ఒక్కరు మద్యం, నగదుతో పాటు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా న్యాయ ప్రజాస్వామ్య బద్దంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అంతే కాకుండా వజ్రాయుధమైన ఓటు విలువ తెలుసుకొని మంచి నాయకుని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నరసింహారావు, ముత్తయ్య, రెవిన్యూ సిబ్బంది, కళాకారులు కాంపల్లి బాలు, నందు, స్నేహ, నీలా మూసా, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కోసమే బీఆర్ఎస్‌లో చేరాను

- రావులపల్లి రాంప్రసాద్

నవతెలంగాణ-దుమ్ముగూడెం



సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు పట్టాలు అందజేసి పేద గిరిజన పోడు సాగుదార్ల సమస్యను పరిష్కరించిన ఘనుడు ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని, అభివృద్ధి, సంక్షేమం చూసే బీఆర్ఎస్‌లో చేరానని ఇటీవల సిపిఐ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన రాష్ట్ర నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి తెల్లం గెలుపుతోనే సాధ్యమవుతుందని తెల్లం వెంకట్రావు గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. బుధవారం లక్ష్మీనగరం బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 19 న భద్రాచలం లో జరుగనున్న కేటీఆర్ రోడ్ షోకి అందరూ హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, పార్టీ సీనియర్ నాయకులు సాగి శ్రీనివాసరాజు, అధికార ప్రతినిధి ఎండీ జానీ పాషా, ఉపాధ్యక్షులు తునికి కామేష్, దిశ కమిటీ సభ్యులు, సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు(శివాజీ) నాయకులు కొత్తూరు సీతారామారావు, జోగా వెంకటరమణ, కణితి లక్ష్మణ్, మోతుకూరు శ్రీకాంత్, సర్పంచ్ సరియం సీతారాం,తెల్లం రామకష్ణ, సోడి కొండయ్య, కాటిబోయిన వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్ష కార్యదర్శులు అల్లాడి వెంకటేష్, జీలకర్ర గంగరాజు నాయకులు పోడియం సుబ్బారావు, రమేష్, జయసింహ పాల్గొన్నారు.

'పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు'

నవతెలంగాణ-అశ్వాపురం

తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ఎన్నికల అనంతరం పినపాక నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని రేగా కాంతారావు కోరిక మేరకు 13న లక్ష్మీపురంలో జరిగిన ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగా దళితుల సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

వైరా బరిలో 12 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-వైరా

వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 12 మంది అభ్యర్థులు రంగంలో నిలిచారు. బుధవారం సాయంత్రం 3 గంటల వరకు ఉపసంహరణ సమయం వరకు లాఖావత్ గిరిబాబు (స్వతంత్ర), ధరావత్ రామ్మూర్తి నాయక్ (స్వతంత్ర), శెట్టి పల్లి శ్రీను (స్వతంత్ర) అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకున్నారు.

బరిలో నిలిచిన అభ్యర్థులు..

భూక్యా వీరభద్రం(సిపిఐ(ఎం), బాణోత్ మదన్‌లాల్ (బిఆర్ఎస్), బానోత్ రాంబాబు(బిఎస్‌పి), మాలోత్ రాందాస్ నాయక్ (కాంగ్రెస్), గుగులోత్ బావ్‌సింగ్ (విద్యార్థుల రాజకీయ పార్టీ), నునావత్ వీరు (సిపిఐ ఎంఎల్(లిబరేషన్), బానోత్ దుర్గా ప్రసాద్ (ఇండియన్ ప్రజా కాంగ్రెస్), మాలోత్ శ్యామ్ లాల్ నాయక్ (రిలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ అలయెన్స్ పార్టీ), దనసరి వెంకటేశ్వర్లు (గొండ్వానా దండ కారుణ్య పార్టీ), సంపత్ కుమార్ తేజావత్(జనసేన), గుగులోత్ తావుర్యా (స్వతంత్ర), పర్సా రాములు (స్వతంత్ర) అభ్యర్థులుగా నిలిచారు. జాతీయ, ప్రాంతీయ పార్టీల ఎన్నికల గుర్తులతో పాటు స్వతంత్ర అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి సత్య ప్రసాద్ గుర్తులను కేటాయిస్తున్నారు.

సర్వమత ప్రార్థనలతో ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్

నవతెలంగాణ-చంద్రుగొండ

అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ చంద్రుగొండ మండల నాయకులు, కార్యకర్తలు, మండల కేంద్రంలో ఉన్న దేవాలయం, చర్చి, మజీద్‌ల్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముందుగా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ఓటర్లకు తెలియజేస్తూ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మండల నాయకులు మాలోత్ బొజ్యా నాయక్, సారెపల్లి శేఖర్, తుమ్మలపల్లి సురేష్, అంతటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి సందర్భంగా భద్రాచలం ఆదివాసి బిఎస్ఎ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ వద్ద అతని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ పాయం రవివర్మ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పూనెం కృష్ణ దొర, ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, సభ్యులు ఇర్ప శ్రీనివాస్, ఆదివాసి మహిళా చైతన్య శక్తి ఉపాధ్యక్షురాలు కొండ్రు సుధారాణి, మహిళా నాయకురాలు అట్టం కమల, అట్టం రామలక్ష్మి మహిళలు, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులు గైర్హాజరు

- మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రద్దు

నవతెలంగాణ-వైరా

బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన వైరా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధుల గైర్హాజరుతో రద్దు చేశారు. 10.30 గంటలకు సమావేశం ఉంటుందని ముందుగా ప్రజాప్రతినిధులకు తెలియజేసినా సమావేశానికి అధ్యక్షత వహించాల్సిన ఎంపీపీతో సహా ఒక్క ఎంపీటీసీ సభ్యులు కూడా హాజరు కాలేదు. 22 మంది సర్పంచ్‌లకుగాను విప్పలమడక, లక్ష్మీపురం, గోవిందాపురం సర్పంచ్‌లు తుమ్మల జాన్‌పావయ్య, అమ్మిక నరసింహారావు, బుద్దా సురేష్‌లు మాత్రమే హాజరయ్యారు. అధికారులు అందరూ హాజరైన ప్రజా ప్రతినిధులు ముఖ్యంగా ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీతో సహా 9 మంది హాజరు కాకపోవటంతో ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి సమావేశాన్ని రద్దు చేశారు. తదుపరి సమావేశం తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

కాంగ్రెస్‌దే గెలుపు

- కో ఆప్షన్ సభ్యులు పాషా

నవతెలంగాణ-అశ్వారావుపేట



అశ్వారావుపేట నియోజక వర్గంలో కాంగ్రెస్‌దే గెలుపు అని మండల పరిషత్ కో - ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.పాషా అన్నారు. జారే ఆదినారాయణ విజయం కాంక్షిస్తూ బుధవారం పలు పంచాయితీల్లో కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజక వర్గం ఏర్పాటు నుండి కాంగ్రెస్ బలంగా ఉందని ఆ క్రమంలోనే మొదటిగా కాంగ్రెస్ అభ్యర్థిగా మిత్ర సేన, రెండో సారి వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు, మూడోసారి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరరావు విజయం సాధించారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, టీడీపీ నాయకులు సలీం, కట్రం స్వామి దొర, నార్లపాటి శ్రీను, నార్లపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-జూలూరుపాడు

జూలూరుపాడు మండలం వీరభద్రపురం గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న చందా రమేష్ కుటుంబాన్ని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని పాండురంగారావులు బుధవారం పరామర్శించి, కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కళ్యాణ్ నరేష్, గాదె కృష్ణయ్య, గోవుల వెంకన్న, మధ్యబోయిన నాగరాజు, కంచర్ల రాజశేఖర్, నల్లమోతు నరేష్, కల్తి రాములు, లింగాల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- రాష్ట్రంలో 80 సీట్లు కాంగ్రెస్‌కి గ్యారంటీ
- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..పార్టీని వీడకండి
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-కల్లూరు



సత్తుపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిష్టానం ఆదేశించిన మేరకు మట్టా రాగమయిని అధిక మెజార్టీతో గెలిపించి సత్తుపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు, దిశ నిర్దేశం చేశారు. బుధవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఐదు మండలాల నాయకులు కార్యకర్తలకు ఏర్పాటు చేసిన సమావేశంలో పొంగులేటి మాట్లాడారు. పార్టీ టికెట్ కోసం పోటీ పడటం అనివార్యమని అయినా పార్టీ ఎవరికైతే టికెట్ కేటాయించిందో వారి గెలుపు కోసం కృషి చేయాల్సిన బాధ్యత కార్యకర్తల పైన ఉందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం నా సొంత గడ్డని ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాత కొత్త అనే భేదం లేకుండా అందరూ సమిష్టిగా సమన్యమయంతో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. కొంతమంది టిక్కెట్ ఆశించి టికెట్ రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ వీడేందుకు సిద్ధమయ్యారని గత పది సంవత్సరాలుగా ఎన్నో కష్టాలు పడిన కార్యకర్తలు ప్రభుత్వం ఏర్పడే సమయంలో పార్టీని వీడటం భావ్యం కాదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 70 నుండి 80 సీట్లు గెలవటం ఖాయమని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా గెలుపు కాంగ్రెస్దేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మట్టరాగమయి మాట్లాడుతూ శీనన్న నాయకత్వంలో సత్తుపల్లిలో అందరం సమన్వయంతో కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని, తొలిసారి మహిళకు అవకాశం వచ్చిందని నన్ను గెలిపించడానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ రాగమయని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల చెందిన నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

కారేపల్లిలో కాంగ్రెస్ జోరుగా ప్రచారం

- ఊరూర చేరికలతో ఊపు • ప్రజాదరణ ఎన్నటికీ మరవను
- వైరా కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్‌నాయక్

నవతెలంగాణ-కారేపల్లి



కాంగ్రెస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం కారేపల్లి మండలంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. చీమ్నాతండా నుండి ప్రారంభమైన ప్రచారం ఊరురా చేరికలతో సందడిగా సాగింది. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు పెరగటంతో ప్రచారం ఊపందకుంది. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజల ఆదరణ ఎన్నటికీ మరవనన్నారు. తన పని తనం గుర్తించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, మీ వెన్నంటే ఉండే నన్ను ఆశీర్వాదించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ ద్వందనీతి, పక్షపాత వైఖరిపై ప్రజలు విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, తలారి చంద్రప్రకాశ్, మల్లెల నాగేశ్వరారవు, గుగులోత్ శ్రీను, తోటకూరి రాంబాబు తదితరులు ఉన్నారు.

కందాళని గెలిపించండి

ప్రచారంలో కందాళ విజయమ్మ, దీప్తి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి విజయమ్మ, కూతురు దీప్తి కోరారు. కందాళ విజయాన్ని కాంక్షిస్తూ వారు బుధవారం తెట్టెలపాడు, కేశ్వాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునే కందాల ఉపేందర్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేని చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో తెట్టెలపాడు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిర్రా కృష్ణయ్య, గుంటి పుల్లయ్య, బిల్లగిరి ధనుంజయ, తొర్రికొండ నాగేశ్వరరావు, కోట్ల వెంకన్న, దొరికొండ వైకుంఠం, ఏపూరి సత్యమయ్య, కొండ లక్ష్మీ బాయ్ పాల్గొన్నారు.

చివరి రక్తం బొట్టు వరకు ప్రజాసేవకే నా జీవితం అంకితం

- స్థానికుడు కావాలా... స్థానికేతరులు కావాలా..?
- ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని నేను
- రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం : ఎన్నికల ప్రచారంలో వనమా, కోనేరు, ఎడవల్లి

నవతెలంగాణ-కొత్తగూడెం

నా చివరి రక్తం బొట్టు వరకు ప్రజాసేవకే నా జీవిత అంకితం చేస్తానని, స్థానికుడు కావాలా... స్థానికేతరులు కావాలా..? అని కొత్తగూడెం నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం సుజాతనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగపేట, లక్ష్మీదేవిపల్లి, గరీబుపేట సెంటర్, ఎస్సీ కాలనీ లక్ష్మీపురం తండా, నిమ్మలగూడెం, పాత నిమ్మలగూడెం, కోమటిపల్లి, సీతంపేట బంజర, సీతంపేట, రాంజీ తండా, రెడ్డిపాలెం, చింతల్ తండా, మర్రితండ, హరిజన తండా, మాల బంజరలలో పర్యటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు, కోనేరు సత్యనారాయణ, ఎడవల్లి కృష్ణ మాట్లాడారు. లోకల్‌లో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని, స్థానికుడు కావాలా....? స్థానికేతరులు కావాలా...? విజ్ఞత కలిగిన ఓటర్లు నిర్ణయించుకోవాలని కోరారు. గూడెం అభివృద్ధి తనతోనే సాధ్యమని అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సహకారంతో సాయశక్తుల అభివృద్ధికి కృషి చేశానన్నారు. చివరి రక్త బొట్టు వరకు ప్రజాసేవకే తన జీవితం అంకితం అన్నారు. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలో జరిగిన ఈ ప్రచారంలో వనమాకు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.



ఐదోసారి కొత్తగూడెం ఎమ్మెల్యే అయ్యి వనమా చరిత్ర సృష్టిస్తారు : డాక్టర్ వనమా అలేఖ్య

కొత్తగూడెం నియోజకవర్గంలో ఇంతవరకు ఎవరు కూడా ఐదు సార్లు ఎమ్మెల్యే కాలేదని, ఈ సారి వనమా కొత్తగూడెం నియోజకవర్గానికి ఐదో సారి ఎమ్మెల్యే అయ్యి చరిత్ర సృష్టిస్తారని వనమా మనవరాలు డాక్టర్ అలేఖ్య అన్నారు. పాత పాల్వంచ యూత్ నిర్వహించిన రోడ్ షోకు హాజరైన వనమా అలేఖ్య స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం, పాత పాల్వంచ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి, రోడ్ షోగా చర్చి లైన్ గ్రౌండ్ వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.వనమా అలేఖ్య మాట్లాడుతూ మా సొంత ఊరు అయినా పాతపాల్వంచ ప్రజలు మాకు అండగా ఉన్నారని, బంపర్ మెజారిటీతో ప్రతిసారి గెలిపిస్తున్నారని, పాత పాల్వంచలో సెంటర్ నుంచి బొడ్రాయి వరకు వేసిన డబల్ బీటి రోడ్డు, సెంటర్‌లో బస్ స్టాప్, కొత్తగా నిర్మించిన పశుఆసుపత్రి, పెద్దబడి స్కూల్లో అదనపు తరగతుల నిర్మాణము ఇవన్నీ అభివృద్ధికి నిదర్శనం అని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని, సీఎం కెసిఆర్ బలపరిచిన వనమా కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వనమా మనీషా, బిఆర్ఎస్వి అధ్యక్షులు బత్తుల మధుచంద్, యూత్ నాయకులు ఫరీద్, తంబళ్ల నాగ సత్యం, రెడ్డిమల్ల మణికంఠ, వాసుమల్ల రాంబాబు, ధర్మరాజుల శంకర్, దేవుడు సాయి, బర్ల అన్వేష్, కంచర్ల రామారావు, పెద్దలు ముక్తేవి రంగమ్మ, లింగమర్ల రాజ్యలక్ష్మి, సునీత, శ్రీదేవి, తిరుపతమ్మ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిని జిల్లా చేయడమే లక్ష్యం

- అభివృద్ధి ఇంతటితో ఆగకూడదు
- బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య

నవతెలంగాణ-వేంసూరు

నియోజకవర్గంలో 1000 కోట్లతో అభివృద్ధి చేశా ఇంకా చేయాల్సి ఉంది అభివృద్ధి ఇంతటితో ఆగకూడదని సత్తుపల్లి బి.ఆర్.ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బుధవారం మండలంలో దిద్దుపూడి కందుకూరు, భరణిపాడు, వెంకటాపురం, అమ్మపాలెం, కుంచపర్తి, బీరాపల్లి తదితర గ్రామాలలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథరెడ్డితో పాటు సండ్ర వెంకట వీరయ్య విస్తృత ప్రచారం నిర్వహించారు. అమ్మపాలెంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సత్తుపల్లిని జిల్లా చేయడమే నా లక్ష్యమని ఖమ్మం తరహాలో అభివృద్ధి చేశానని ఐటీ టవర్ మంజూరు చేయిస్తానని అన్నారు. వేంసూర్ నుండి మర్లపాడు వరకు డివైడర్లు ఏర్పాటు చేసి సెంటర్ లైటింగ్ సమీకృత మార్కెట్ ఏర్పాటు సత్తుపల్లి లో ఆటోనగర్ ఏర్పాటు సత్తుపల్లి అటవీ శాఖ స్థలాలలో ఇల్లు లేని నిరుపేదలకు పంచుతామని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకువచ్చి మీ పాదాలకు కడుగుతామన్నారు. ఇప్పటికే సత్తుపల్లిలో నర్సింగ్ కాలేజీ పాలిటెక్నిక్ కళాశాల నియోజవర్గ కేంద్రంలో రెండు కోట్లతో షాదీ ఖానా నిర్మాణం వేంసూరులో రెసిడెన్షియల్ కళాశాల బస్టాండ్ నిర్మాణం బుగ్గపాడు ఫుడ్ పార్క్ అధునీకరణ కల్లూరు మున్సిపాలిటీగా ఏర్పాటు చేయటం తదితర హామీలను అమలు చేస్తామని అన్నారు.



తప్పుడు పద్ధతిలో రెండు కులాలను అడ్డుపెట్టుకొని ప్రచారం చేయటం కరెక్ట్ పద్ధతి కాదని అన్నారు. విలేకరుల సమావేశంలో ఎంపీ బండి పార్థసారధి రెడ్డి, డీసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, కంటే వెంకటేశ్వరరావు, మందపాటి మహేశ్వర్ రెడ్డి, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకర్ రెడ్డి, సురేష్ రాంబాబు, పాల్గొన్నారు.

గోదావరి ముంపు బాధితులకు ఇంటి స్థలం ఇవ్వాలి

- ఇండ్ల నిర్మాణం కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి
- రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చర్ల



బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ గోదావరి వరద ముంపు బాధితుల సమస్యపై లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విమర్శించారు. గోదావరి వరద ముంపు బాధితులకు ముంపు లేని మెరక ప్రాంతంలో ఇంటి స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మాణం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని చెప్పారు. చర్ల మండలంలో విజయ కాలనీ, కేశవాపురం, గుంపెనగుడెం, కొత్తపల్లి, చిన్న మెడిసి లేరు, పులిగుండాల, కొండేవాయి, చింతగుప్ప తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. సభలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారాలతో ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం ద్వారా వరద ముంపు బాధితులకు న్యాయం జరుగుతుందని వివరించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ మండల ప్రజల అభివృద్ధి సంక్షేమం మీద లేదని చెప్పారు. పార్టీలు మార్చే నాయకులను నమ్ముకుంటే వారు అమ్ముడుపోయిన విధంగానే ప్రజలను కూడా అమ్ముకుంటారని చెప్పారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యేగా గెలిస్తే వరద బాధితులకు, కోరగడ్డ నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని, నష్టపరిహారాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయలేకపోయారో బిఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్సీలు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయించడంలో విఫలమైన ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు అడిగే నైతికత లేదన్నారు. ఒంటిమీద చొక్కాలు మార్చినంత సులభంగా పార్టీలు మారే నాయకులను గ్రామాలకు రాకుండా తరిమి కొట్టాలన్నారు. డబ్బు, మద్యం తదితర ప్రలోభాలను ప్రజలు తిరస్కరించాలని పార్టీ విజ్ఞప్తి చేసింది. మండలంలో డాక్టర్లు లేకపోతే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కనీసం డాక్టర్‌ను కూడా నియమించలేని అసమర్థులుగా మారిపోయారని పార్టీ తెలిపింది. ఎమ్మెల్యేగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేక చతికిలబడి పోయిందని, అవినీతిపరులకు, అసమర్థులకు పార్టీలు మారే వ్యక్తులకు ఓటు వేస్తే ఆ ఓటు విలువకు సార్థకత ఉండదని తెలిపింది. ప్రశ్నించే శక్తి, ప్రజా సమస్యలపై పోరాడే ధైర్యం ఎర్ర జెండాకు మాత్రమే ఉందని అటువంటి సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని, సుత్తీ కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మచారి, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి కారం నరేష్, మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు, పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి, పామరు బాలాజీ, కొమరం కాంతారావు, దొడ్డి హరినాగ వర్మ, బందెల చంటి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | నవంబర్ 16 2023 | www.navatelangana.com

సత్తుపల్లి అసెంబ్లీ బరిలో 23 మంది అభ్యర్థులు

ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ

నవతెలంగాణ-సత్తుపల్లి

ఈ నెల 30న జరగనున్న సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికల బరిలో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 23 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్లను ఉపసంహరించుకున్న అభ్యర్థుల్లో ఒకరు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థి కాగా మరొకరు బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్థిగా తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. పోటీలో ఉన్న ప్రధాన పార్టీల్లో బీఆర్ఎస్ నుంచి సండ్ర వెంకట వీరయ్య, సీపీఐ(ఎం) నుంచి మాచర్ల భారతి, కాంగ్రెస్ పార్టీ నుంచి మట్టా రాగమయి, బీజేపీ నుంచి నంబూరి రామలింగేశ్వరరావు ఎన్నికల బరిలో ఉండగా, పలు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులతో కలిపి 19 మంది ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. మొత్తంగా 23 మంది అభ్యర్థులు సత్తుపల్లి అసెంబ్లీకి పోటీ చేస్తున్నట్లు సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి తెలిపారు.

జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం సందర్భంగా ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ - బోనకల్



జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, సిద్ధార్థ యోగ విద్యాలయం రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్, గాంధీ జ్ఞాన యోగ, సోషల్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస పోటీలను మానవ జీవితంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై రావినూతల ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామల్ల పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రకృతి ప్రాధాన్యతను సమాజానికి తెలియజేయాలని కోరారు. ఈ పోటీల్లో బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన వెంకట స్వాతి ప్రథమ బహుమతి, రావినూతల ఉన్నత పాఠశాలకు చెందిన యశ్వంత్ ద్వితీయ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతి సాధించిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు నిర్వాహకులు పి. పుల్లారావు తెలిపారు. ఈ ఉపన్యాస పోటీలకు న్యాయ నిర్ణీత గా బోనకల్ జూనియర్ కాలేజ్ హిస్టరీ లెక్చరర్ అంతోటి తిరుపతిరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వీరరాజు, జుబెదా, గిరిధర్, అనిత పాల్గొన్నారు.
మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన బ్రాహ్మణపల్లి విద్యార్థి స్వాతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రామకృష్ణ ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్ తదితరులు అభినందించారు.

10 కేజీల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెంబర్-2 బయట నిర్వహించిన తనిఖీలలో ఉత్తర ప్రదేశ్‌కి చెందిన గుడ్డు అనే వ్యక్తి వద్ద సుమారు 10 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఖమ్మం ఎక్సైజ్ టూ స్టేషన్ సీఐ ఆర్.రాజిరెడ్డి తెలిపారు. విశాఖపట్నం చుట్టుప్రక్కల నుండి గుర్తు తెలియని వ్యక్తుల గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌కి గంజాయి తీసుకెల్తునట్లు విచారణలో వెల్లడైందని అన్నారు. పట్టుకున్న ఎండు గంజాయి విలువ ప్రస్తుత మార్కెట్‌లో సుమారు రూ.2,50,000 ఉంటుందని, ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ ఎం.సరిత, సిబ్బంది మౌలంకార్, నర్సింహా, వీర భద్రం, గురుప్రసాద్,సురేందర్, రాధ, భద్రమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చా ఆదరించండి

కాంగ్రెస్ అభ్యర్థి మట్ట రాగమాయి

నవతెలంగాణ-వేంసూరు



సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చా ఆదరించి గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి అన్నారు. బుధవారం పల్లెవాడ, చోడవరం, రాజు గూడెం తండ, ఎర్రగుంట, లింగపాలెం తదితర గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.

రైలు నుండి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఎర్రుపాలెం

గంగినేని-ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని రైలు నుండి జారిపడి ప్రమాదవ శాత్తు ఓ వ్యక్తి మృతి(30) చెందిన ఘటన బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. సీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లేవని కేవలం మంగళవారం అతను ప్రయాణించిన తణుకు నుండి బస్ టికెట్, అదే రోజు సాయంత్రం విజయవాడ నుంచి ఖమ్మంకు రైలు టికెట్ జేబులో లభించినట్లు వేణుగోపాల్ తెలిపారు. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. వివరాలకు 9963641484, 8712658607 సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఘనంగా వంకాయలపాటి రమణ ప్రసాద్ జయంతి

నవతెలంగాణ-ఖమ్మం



వంకాయలపాటి రమణ ప్రసాద్ 60వ జయంతిని ఖమ్మం వివిసి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ రాజా నాకు చెడ్డీ దోస్త్ అని అన్నారు. ఈ వివిసి వివిఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతిసేవ కార్యక్రమం నా చేతులమీదుగా ఎన్నో చేశానని, కరోనా సమయంలో పేదవారికి, నిరుపేద మెకానిక్ కుటుంబాలకు రేషన్ సరుకులు ఇవ్వడం జరిగిందని, అదే కరోనా సమయంలో చాలా సంస్థలు జీతాలు ఇవ్వడానికి ఇబ్బంది పడ్డాయని, కానీ వీవీసీ, వీవీఆర్ గ్రూప్ మాత్రం ప్రతి ఉద్యోగికి జీతాలు ఇచ్చిందని అన్నారు. వివిసి బ్రాండ్‌ని క్రియేట్ చేసిన వంకాయలపాటి వీరయ్య చౌదరి, ఆ గ్రూప్‌ని వివిసి విఆర్‌పి గ్రూప్ గా ఈ ఇద్దరు అన్నదమ్ములు విస్తరించారని కానీ ఎప్పుడు రమణ ప్రసాద్ లేని లోటుని వివిసి రాజా కొన్ని వేల కుటుంబాలు పెద్దదిక్కుగా వసుదైక కుటుంబంగా మీతో కలసి ఉన్నారని అన్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వీరయ్య చౌదరితో నాకు ప్రత్యేక అనుబంధమున్నదని గుర్తు చేసుకున్నారు. వివిసి విఆర్‌పి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ప్రతి సంవత్సరం వివిసి విఆర్‌పి గ్రూప్ ఉద్యోగులు వివిసి వివిఆర్ ట్రస్ట్ ద్వారా రక్త దానం చేయడం జరిగిందన్నారు. 60వ జయంతి సందర్భంగా మన ఖమ్మం వైకుంఠధామంనకు ఒక వైకుంఠరథం, నాగులవంచనకు ఒక మంచి నీటి ఆర్వో ప్యూరిఫైడ్ ప్లాంట్ ను మా వివిసి వివిఆర్ ట్రస్ట్ ద్వారా అతిత్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. త్వరలో బోడేపూడి విజ్ఞాన కేంద్రం ద్వారా మా వివిసి వివిఆర్ ట్రస్ట్ ద్వారా జనరిక్ మెడిసిన్స్ వైరా రోడ్ లో అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. వివిసి వివిఆర్ గ్రూప్‌లో 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగులను వివిసి రాజా, సంస్థ డైరెక్టర్స్ వంకాయలపాటి వీరేన్ చోదరి, వంకాయలపాటి వికాస్ చౌదరి, వంకాయలపాటి ఆదిత్య చౌదరి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ద్రౌపతి, జీఎంలు, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-కామేపల్లి

ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోవిందరాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉన్నదని అన్నారు. ఉద్యోగ రీత్యా బదిలీలు తప్పవని పనిచేసే చోట విధి నిర్వహణలో సమర్థవంతంగా అంకితభావంతో పనిచేసినప్పుడు ప్రజల మనల్ని పొందవచ్చు అని అన్నారు. విధి నిర్వహణలో, విద్యార్థులకు విద్యను అందించడంలో అలసత్వం ఏమాత్రం వహించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులకు సహకరించకండి : డీఎస్పీ రాఘవేంద్రరావు

నవతెలంగాణ-పినపాక



అసాంఘిక శక్తులకు సహకరించవద్దని డీఎస్పీ రాఘవేంద్రరావు అన్నారు. సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మారుమూల ఆదివాసీ గ్రామం చింతలపాడులో బుధవారం పర్యటించారు. గిరిజనులతో డీఎస్పీ రాఘవేంద్రరావు మాట్లాడుతూ గ్రామాల్లోని యువకులు మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. చక్కగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల సీజన్ నడుస్తున్న నేపథ్యంలో ఓటు హక్కు కోసం ప్రలోభాలకు గురి చేస్తే వెంటనే తెలియజేయాలని కోరారు. అనంతరం గోదావరి పరివాహక ప్రాంతాలలో పర్యటించి పడవలు నడిపే వారితో మాట్లాడారు. ఎవరైనా కొత్తవారు గోదావరి దాటి వస్తే సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, హెడ్ కానిస్టేబుల్ దిలీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సెక్రటరీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

ఎంపీఓ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-పినపాక

గ్రామపంచాయతీ సెక్రటరీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పినపాక మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం, వెంకటరావుపేట, జగ్గారం, ఈ.బయ్యారం గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించారు. గ్రామపంచాయతీలలో జరుగుతున్న పనులపై అసహనం వ్యక్తం చేశారు. పాత రెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక లను పరిశీలించిన ఆయన పూర్తిస్థాయిలో పనులు నిర్వహించాలని, పంచాయతీ లో నీరు సరఫరా చేసే ట్రాక్టర్ సైతం రిపేరుతో కొద్ది నెలలుగా పక్కకు ఉంచడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ బయ్యారం గ్రామపంచాయతీలో డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. చింతల బయ్యారం గ్రామంలో రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించి మొక్కల చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా చూడాలని ఆదేశించారు. పంచాయతీలలో బాధ్యతాయుతంగా పనులు చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రతిరోజు 5 నుండి 6 గ్రామపంచాయతీలు సైతం పర్యవేక్షణ చేస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సెక్రటరీలు అశోక్, ఆదినారాయణ, జైపాల్ రెడ్డి, సాంబశివరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వేచ్ఛ, న్యాయబద్ధ, ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నాం

కలెక్టర్ విపి గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం



స్వేచ్ఛ, న్యాయబద్ధ, ప్రశాంత ఎన్నికలకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో నిఘా కళ్ళు, వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పారదర్శకంగా పోలింగ్ నిర్వహణకు సాంకేతికతను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని 1456 పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాటుచేసి, వెబ్ కాస్టింగ్ ద్వారా పటిష్ట నిఘా పెట్టనున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేలా, ఎప్పటికప్పుడు పోలింగ్ సరళితో పాటు, నిరంతర పర్యవేక్షణ చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. వెబ్ కాస్టింగ్‌తో తక్షణ స్పందన, చర్యలకు అవకాశం కలుగుతుందని, డబ్బు, మద్యం పంపిణీ చేసే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో అక్రమాల అడ్డుకట్టకు వెబ్ కాస్టింగ్ దోహదపడుతుందన్నారు. వీడియో రికార్డింగ్ ద్వారా నిందితుల గుర్తింపు, చర్యలకు చేపట్టవచ్చన్నారు.

ఈవిఎం గోదాము మిగులు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ వి.పి. గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం

ఈవీఎం గోదాము మిగులు పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో రూ.2.78 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈవిఎం గౌడౌన్ నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు చివరి దశలో ఉన్నట్లు తెలిపారు. పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాంగణంలో వాహనాల కదలికలు, పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రహరీ గోడ ఏర్పాటుకు, అప్రోచ్ రోడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు.

ఎమ్మెల్యే తనయుల ప్రచారం

తల్లాడ : తల్లాడ మండలం నూతన్‌కల్, రంగం బంజర గ్రామాలలో సండ్ర తనయులు భార్గవ్, తేజ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజకీయాలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే అభ్యర్థిని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. లక్ష్మీపురం గ్రామంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ తుమ్మ శ్రీనివాసరావు రంగం మందిర సర్పంచ్ షేక్ బాబు ఎంపీటీసీ మోహన్ శెట్టిపల్లి లక్ష్మణరావు వైరా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇల్లందు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేద్దాం

నవతెలంగాణ-కామేపల్లి

ఇల్లందు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేద్దాం, అభ్యర్థి హరిప్రియను గెలిపిద్దాం అని జడ్పిటిసి బానోతు వెంకట్ ప్రవీణ్ కుమార్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు అన్నారు. కామేపల్లి మండల పరిధిలోని కొత్త లింగాల బస్టాండ్ సెంటర్లో గల బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో విసుకుపోయి బిఆర్ఎస్ పార్టీ అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంతోటి అచ్చయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

నవతెలంగాణ-పినపాక

ఆదివాసీ తొలిపోరాట యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలు పినపాక మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా నాయకులు గోగ్గల రామకృష్ణ దొర ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి మల్లారం గ్రామంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకులు స్వాతంత్ర్య పోరాటంలో బిర్సా ముండా పోరాటం ప్రత్యేకమైనదన్నారు. 1875లో జన్మించిన బిర్సా ముండా 1900లో కన్నుమూశారని, అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడిగా జానపద నాయకుడిగా ఆయన ప్రస్థానం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సారయ్య, పాల్గొన్నారు.